శ్రీ గురు బ్రహ్మణే నమః

# శ్రీవరలక్ష్మీవ్రతకల్పము




సంకలనము

## ఆరవెల్లి అనంత పద్మనాభాచార్యులు

అర్చకులు, పురోహితులు

**శ్రీకోదండ రామ ఆలయం**

మాధవధార, విశాఖపట్టణము.

# శ్రీ వరలక్ష్మీ వ్రతకల్పము

శ్రీ ప్లవనామ సంవత్సర శ్రావణమాస సందర్భముగా సమర్పణ



శ్లో॥ మాతర్నమామి కమలేకమలాయతాక్షి
శ్రీవిష్ణు హృత్కమల వాసిని విశ్వమాతః
క్షీరోదజే కమల కోమల గర్భ గౌరీ
లక్ష్మీ ప్రసీద సతతం నమతాం శరణ్యే ॥

మూల్యము : భక్తి, శ్రద్ధ

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

సంకలనం

**ఆరవెల్లి అనంత పద్మనాభాచార్యులు**
అర్చకులు, పురోహితులు
మాధవధార, ఉడాకాలనీ,
విశాఖపట్నం.

# వ్రతమునకు కావలసిన సామాగ్రి వ్రత విధానము

పసుపు, కుంకుమ, తమలపాకులు 50, వక్కలు 10, అగరబత్తిపుల్లలు 10, కర్పూరం బిల్లలు 10, అరటిపండ్లు 12, రకరకాల పండ్లు, కొబ్బరికాయలు 2, బియ్యం 1/4కేజి, అక్షతలు 100గ్రా., మామిడి చిగురుకొమ్మ, పట్టుపోగు తోరణము, జాకెట్టు ముక్క (బ్లౌజుపీస్) దీపారాధన సామగ్రి, ఆచమనపాత్ర, శుద్ధజలపాత్ర, వరలక్ష్మీ కలశం, 12 రకముల పిండి వంటలు (బూరెలు, గారెలు వగైరా), శక్త్యానుసారం బంగారులక్ష్మీరూపు లేదా శుభ్రపరచిన పాతబంగారునగ.

**విధానం :** స్త్రీలు తమ ఇండ్లను కడిగి, ముగ్గులు పెట్టి, మామిడి తోరణములు కట్టి అలంకరించవలెను. శుచిగా స్నానం చేసి శుభ్రమైన వస్త్రములు ధరించి, నుదుట కుంకుమ బొట్టు పెట్టుకొని ఇరుగుపొరుగు ముత్తైదువులను ఆహ్వానించవలెను. ఇంటిలోని దేవుడు మూల ముగ్గువేసి, పీటవేసి పసుపు రాసి బొట్టులు పెట్టి, ఈశాన్యంగా ఉంచి, పీట మధ్యలో బియ్యంపోసి బియ్యంపై లక్ష్మీ కలశం ఉంచవలెను. కలశానికి ఇరువైపులా దీపములు

పెట్టవలెను. పుస్తకంలో ఉన్న ప్రకారం వ్రతం ఆచరించ వలెను.

భార్యాభర్తలు ఇరువురు వ్రతం చేయవచ్చును. భర్తకు అవకాశం లేని యెడల భార్య మాత్రమే వ్రతం చేయవచ్చును. మరియు అత్తగారు (సువాసిని) తోటి కోడళ్ళు (సువాసిని) కలసి వ్రతం ఆచరించవచ్చును. వ్రతం పూర్తి అయినతరువాత ముత్తైదువులకు శక్త్యానుసారం పసుపు, కుంకుమ, తాంబూలం వాయనం ఇయ్యవలెను. మా కుటుంబసభ్యులు క్షేమంగా ఆరోగ్యంగా, ఐశ్వర్యములతో సుఖజీవనం ఇవ్వమని శ్రీవరలక్ష్మిని ప్రార్థించవలెను. ఇంటిలోని పెద్దలైన అత్తమామలకు, తల్లిదండ్రులకు పాదాభినమస్కారములు చేయవలెను. కుటుంబసభ్యులందరితో ఆనందంగా ప్రసాదంతో పాటు విందుభోజనం చేయవలెను. శుక్రవారం సాయంకాలం ఇళ్ళంతా శుభ్రం చేసుకొని స్నాన అలంకరణ చేసుకొని కలశం వద్ద మరలా దీపారాధన చేసి ప్రార్థన చేసుకోవలెను. దేవాలయ సందర్శనం చేసుకోవలెను.



శ్రీం శ్రీయై నమః

# "వందే ముకుంద ప్రియాం"

మన భరత ఖండం పరమ పవిత్రం, పుణ్యప్రదం, సత్కర్మలకు ఆనవాలమైనది. దేవతలు కూడా ఈ భూమిపై నివసించాలని కోరుకుంటారు. అనాదిగా ఈ భూమి యందు యజ్ఞయాగాదులు, క్రతవులు విశేష పూజ, దీక్షలకు, వ్రతములకు పుట్టినిల్లుగా ఒప్పుచున్నది. యిందలి మానవులు భగవంతుని స్త్రీ పురుష రూపమున ఆరాధించుచూ మనో కామనలను పొందుచూ సత్ఫలితములను అనుభవించుచున్నారు. సనాతన ఋషులు పరోపకార సత్సంకల్పముతో మానవులకు ఆచరణ యోగ్యమైనవి, వారివారి మనో కోర్కెలను సులభముగా తీర్చ. శక్తికలవి వివిధ దైవీసంబంధములైన వ్రతములను, ఉద్యాపనలను తామెరింగిన విధి విధానములను తెలియజేసిరి. అందునా పురాణ వాచస్పతి వేద విభాగ కర్త **వేదవ్యాసులవారు** తమ అష్టాదశ పురాణములో వాటిని సందర్భోచితముగా తెలియజెప్పిరి. అందునా స్కాందపురాణమున మరియు భవిష్యోత్తర పురాణమున స్త్రీలకు సులభముగా ఆచరణయోగ్యములైన వ్రతములను

అధికముగా తెలియజేసిరి. పురాణములలోని పూజ, వ్రత విధానములను సూతమహర్షి, గౌతమ మహర్షి మొదలగా ఋషులందరూ సాంగోపాంగముగా అధ్యయనం చేసి లోక కళ్యాణార్థం ప్రజలందరికి అర్థమగునట్లు వివిధ సందర్భములలో వ్రతములను, పూజలను వివరముగా తెలియపరచిరి. అందులోని ఉదాహరణ గా **కేదారేశ్వర వ్రతము, మంగళగౌరీ వ్రతము, వటసావిత్రి వ్రతము, శ్రీసత్యన్నారాయణ వ్రతము, వినాయక వ్రతకల్పము, వరలక్ష్మీవ్రతము** మొదలగునవి కలవు. ప్రస్తుతము నా ఆధ్యాత్మిక ప్రచురణలలో భాగంగా ఈ సంవత్సరం ప్లవనామ సంవత్సర శ్రావణమాస శుభవేళ భక్తుల ఉపయోగార్థము శ్రీ వరలక్ష్మీవ్రత కల్పమును పురాతన ప్రతుల నుండి ఉద్ధరించి, వివిధ స్తోత్రములను చేర్చి ముద్రించి సమర్పించుచున్నాను. ఈ వ్రత విధానము ప్రకారము స్త్రీలందరూ శ్రీవరలక్ష్మీ వ్రతమును శ్రద్ధతో ఆచరించి క్షీరసాగర పుత్రి, శ్రీమన్నారాయణుని వక్షస్థలవాసిని, కమలాలయు సర్వదేవతలచే పూజ్యనీయురాలు, లోకములకు బంగారు దీపకాంతిని ప్రసాదించునది బ్రహ్మ, గంగాధరులు మొదలుగా గల దేవతలకు సర్వ విభవములను పొందు భాగ్యమును

అనుగ్రహించునది. ముల్లోకములు తానై తల్లివలె పోషించునది అయిన **శ్రీవరలక్ష్మి అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులై** సౌభాగ్యమును, సంపదలను అష్టైశ్వర్యములను పొందుదురుగాక అని ప్రార్థిస్తూ, శ్రీలక్ష్మీ సంపన్నులు నిరంతర భగవత్ సేవకులు ధర్మపరులు అయిన ఎన్నో ఆధ్యాత్మికకార్యక్రమములకు, ప్రచురణలకు పోషకులు, దాతలు అయిన దాతల పవిత్ర ద్రవ్యముతో ముద్రితమైన ఈ పుస్తకము, ఈ శుభవేళ మీ కరకమలముల అలంకరించినది. దీనిని స్వీకరించ మనవి.

శ్రీమాధవసమాజ సభ్యులు, మాధవదార, శ్రీకోదండ రామాలయ కమిటీ వారికి, అందముగా ముద్రించిన **మమతా ప్రెస్** వారికి సర్వదా శ్రీవరలక్ష్మీదేవి అనుగ్రహించుగాక అని శ్రీలక్ష్మీనారాయణుని ప్రార్థిస్తూ...

**తేది : 8-8-21** | **భాగవతదాసుడు**
**విశాఖపట్నం** | **ఆ.అ.ప. ఆచార్యులు**

**"సర్వేజనాః సుఖినో భవంతు"**

శ్రీరస్తు

# వరలక్ష్మీ వ్రత కల్పము

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం॥
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోప శాంతయే ॥

దీపము వెలిగించి గంట వాయించవలెను.

## సంకల్పము :

శ్రీ గురుభ్యోనమః

ఆచమ్య.... ఆచమనము చేయవలెను.

ఓం కేశవాయ నమః (స్వాహా)

ఓం నారాయణాయ నమః (స్వాహా)

ఓం మాధవాయ నమః (స్వాహా)

**(చేతిలో మూడు ఉద్ధరిణుల నీరు వేసుకొని ముమ్మారు త్రాగవలెను).**

గోవిందాయ నమః, (కుడిచేతిని కడుగుకొనవలెను) విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయనమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః,

జనార్ధనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణాయ నమః

**భూతోచ్చాటన**

**శ్లో॥ అపక్రామంతు భూతాద్యాః పిశాచా స్సర్వతోదిశం**
**సర్వేషా మవిరోధేన పూజాకర్మ సమారభేత్.**

(అక్షతలు వెనుకకు వేసుకొనవలెను.) (కుడిచేతి బ్రొటన వేళ్ళు మరియు మధ్య రెండు వేళ్ళ చివరలతో ముక్కు పట్టుకొనవలెను).

**శ్లో॥ అంగుళ్యాగ్రై నాశికాగ్రైః సంపీడ్యం పాపనాశనం**
**ప్రాణాయామ మిదం ప్రోక్తం ఋషభిః పరికల్పతం.**

(మమ అనుకొనవలెను)

శ్రీ గోవింద గోవింద గోవింద అని స్మరించవలెను.

**(యజ్ఞోపవీతదారులు ప్రాణాయామము చేయవలెను).**

ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభేశోభనే ముహూర్తే, శ్రీమహా విష్ణోరాజ్ఞయా ప్రవర్త మానస్యః అద్య బ్రహ్మణః ద్వితీయపరార్ధే, శ్వేత వరహా కల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమ పాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణాయనే దిగ్భాగే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన....... నామ సంవత్సరే (ఈ సంవత్సరం పేరు) దక్షిణాయనే వర్షఋతౌ శ్రావణ మాసే శుక్లపక్షే.... (ఈరోజు తిథి) తిథౌ భృగు వాసరే, శుభనక్షత్రే శుభయోగే, శుభకరణ ఏవంగుణ

విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్............. గోత్రః ........(భార్యభర్తల పేర్లు) నామధేయవతి, మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీవరలక్ష్మీ ప్రీత్యర్థం సౌభాగ్య సత్సంతాన సహ కుటుంభానాం క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్య, సౌభాగ్య, సత్సంతాన, ధనకనక, వస్తు, వాహనాది సిద్ధ్యర్థం, వర్షే వర్షే ప్రయుక్త శ్రీవరలక్ష్మీ దేవీ ముద్దిశ్య, వరలక్ష్మీదేవీ ప్రీత్యర్థం భవిష్యోత్తర పురాణ కల్పోక్తప్రకారేణ యావశక్తి ధ్యానావాహనాది షోడశోపచార సహిత వరలక్ష్మీ వ్రతం కరిష్యే.

**ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే తదంగ కలశారాధనం కరిష్యే.**

(శుద్ధ జలపాత్రకు గంధము అద్ది, కుంకుమతో బొట్టుపెట్టి నిండుగా నీళ్ళుపోసి, అక్షతలు, పుష్పములు కలశములో వేసి కుడి అరచేయి మూతపెట్టి క్రింది శ్లోకములు చదువు కొనవలెను)

**శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్ర సమాశ్రితః**
**మూలే తత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృ గణాశ్రితః ॥**
**కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుందర**
**ఋగ్వేదోథ యజుర్వేధ సామవేదో హ్యధర్వణః**
**అంగైశ్చ సహితా స్సర్వేకులశాంబు సమాశ్రితాః ॥**
**గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥**

**కలశోదకేన దేవం ఆత్మానం పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య**

(కలశంలోని నీటిని పుష్పముతో దేవునిపైన, పూజా ద్రవ్యములపైన, పూజచేయువారిపైన చల్లుకొనవలెను).

## శ్రీ మహాగణపతి పూజ

పళ్లెములో బియ్యం పోసి పసుపు విఘ్నేశ్వరుని ఉంచవలెను. ముందుగా పసుపు విఘ్నేశ్వరుని పూజించవలెను.

ఓం గణానాం త్వా గణపతిగ్ం
హవామహే కవిం కవీనాముప వశ్రవస్తమం
జ్యేష్ఠరాజం బ్రహ్మనాం బ్రహ్మణస్పతే
ఆనశ్శృణ్వ న్నూతిభి స్సీద సాధనమ్.

**వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ,**
**నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥**

శ్రీమహాగణాధిపతయే నమః ధ్యాయామి
**(పుష్పం ఉంచవలెను)**

శ్రీమహాగణాధిపతయే నమః ఆవాహయామి
**(అక్షతలు వేయవలెను)**

శ్రీమహాగణాధిపతయేనమః ఆసనం సమర్పయామి
**(అక్షతలు వేయవలెను)**

శ్రీమహాగణాధిపతయేనమః పాద్యం సమర్పయామి
**(నీళ్లు చల్లవలెను)**

శ్రీమహాగణాధిపతయేనమః అర్ఘ్యం సమర్పయామి

**(నీళ్లు చల్లవలెను)**

శ్రీమహాగణాధిపతయే నమః ఆచమనీయం సమర్పయామి

**(నీళ్లు చల్లవలెను)**

శ్రీమహాగణాధిపతయేనమః స్నానం సమర్పయామి

**(నీళ్లు చల్లవలెను)**

శ్రీమహాగణాధిపతయేనమః వస్త్రం సమర్పయామి

**(పుష్పం ఉంచవలెను)**

శ్రీమహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి

**(పుష్పం ఉంచవలెను)**

శ్రీమహాగణాధిపతయేనమః గంధం సమర్పయామి (చందనం చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః దూర్వ, పుష్ప అక్షతైః పూజయామి

| | |
|---|---|
| ఓం సుముఖాయ నమః | ఓం ధూమకేతవే నమః |
| ఓం ఏకదంతాయ నమః | ఓం గణాధ్యక్షాయ నమః |
| ఓం కపిలాయ నమః | ఓం ఫాలచంద్రాయ నమః |
| ఓం గజకర్ణికాయ నమః | ఓం గజాననాయ నమః |
| ఓం లంభోదరాయ నమః | ఓం వక్రతుండాయ నమః |
| ఓం వికటాయ నమః | ఓం శూర్పకర్ణాయ నమః |
| ఓం విఘ్నరాజాయ నమః | ఓం హేరంబాయ నమః |
| ఓం గణాధిపాయ నమః | ఓం స్కందపూర్వజాయ నమః |

శ్రీ మహాగణాధిపతయే నమః

**(ధూపము చూపవలెను)**

శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి

**(దీపం వెలిగించవలెను)**

శ్రీ మహాగణాధిపతయే నమః నైవేద్యం సమర్పయామి.

**(బెల్లం నివేదన చూపవలెను)**

అనంతరం ఆచమనీయం సమర్పయామి

**(నీళ్ళు విడువ వలెను)**

శ్రీమహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి,
శ్రీమహాగణాధిపతయే నమః నీరాజనం దర్శయామి

**(కర్పూరం వెలిగించవలెను)**

**మంత్రపుష్పం :**

ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్॥ సువర్ణదివ్య మంత్రపుష్పం సమర్పయామి, శ్రీమహాగణాధిపతయే నమః ప్రదక్షణాది నమస్కారం సమర్పయామి, శ్రీమహాగణాధి పతయే నమః షోఢశోపచార పూజాం సమర్పయామి.

శ్రీమహాగణపతయే నమః ప్రసాదం శిరసి ధారయామి. (విఘ్నేశ్వరుని వద్ద పూజ చేసిన పుష్పం, అక్షతలు శిరస్సున ఉంచుకొనవలెను.)

శ్రీ మహాగణాధిపతిం యదా స్థానం ముద్వాసయామి (గణపతిని కలశానికి ఈశాన్యమూలగా ఉంచవలెను.)

# శ్రీ వరలక్ష్మీ కలశ స్థాపనము

శ్రీ వరలక్ష్మీ కలశమునకు పసుపు రాసి, కుంకుమ బొట్టుపెట్టి, అందులో గంధం, అక్షతలు, పుష్పము, మామిడి చిగుర్లు నిండుగా బియ్యం ఉంచవలెను. కొబ్బరికాయకు పసుపు రాసి, కుంకుమ బొట్టు పెట్టి పీచు మీదకు ఉండునట్లు కలశముపై కొబ్బరికాయను ఉంచి జాకెట్టు ముక్క పెట్టి పూలమాలలచే, బంగారు వస్తువులచే అలంకరించవలెను.

**శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్ర సమాశ్రితః**
**మూలే తత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృ గణాశ్రితః॥**
**కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుందర**
**ఋగ్వేదోధ యజుర్వేధ సామవేదో హ్యధర్వణః**
**అంగైశ్చ సహితా స్సర్వేకలశాంబు సమాశ్రితాః ॥**
**గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥**

లక్ష్మీ ప్రతిమ (బంగారుకాసు) ను గంధంచే అలంకరించి కలశం వద్ద ఉంచవలెను.

**శ్లో॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే**
**నారాయణప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా॥**

**శ్లో॥ క్షీరోదార్ణవసంభూతే కమలే కమలాలయే**
**సుస్థిరాభవ మేగేహే సురాసుర నమస్కృతే ॥**

శ్రీవరలక్ష్మి దేవతాయై ధ్యాయామి!! (పుష్పము వేయవలెను)

**శ్లో॥ సర్వమంగళమాంగల్యే విష్ణువక్షస్థలాలయే**
**ఆవాహయామి దేవీ త్వాం, సుప్రీతా భవసర్వదా॥**

వరలక్ష్మీ దేవతా మావాహయామి!!
(పుష్పము వేయవలెను)

**శ్లో॥ సూర్యాయుత నిభస్ఫూర్తేస్ఫురద్రత్న విభూషితే**
**సింహాసన మిదం దేవీ స్థీయతాం సురపూజితే ॥**

రత్న సింహాసనం సమర్పయామి !!
(పుష్పము వేయవలెను)

**శ్లో॥ శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితం**
**అర్ఘ్యం దాస్యామితే దేవీ గృహాణ సురపూజితే॥**

అర్ఘ్యం సమర్పయామి!! (నీళ్ళు చల్లవలెను)

**శ్లో॥ సువాసితజలం రమ్యం సర్వతీర్థ సముద్భవం**
**పాద్యం గృహాణ దేవీత్వం సర్వదేవ నమస్కృతే॥**

పాద్యం సమర్పయామి!! (నీళ్ళు చల్లవలెను)

**శ్లో॥ సువర్ణకలశానీతం చందనాగురు సంయుతం**
**గృహాణాచమనం దేవీ మయా దత్తం శుభప్రదే॥**

ఆచమనీయం సమర్పయామి!! (నీళ్ళు చల్లవలెను)

**శ్లో॥ పయోదధిఘృతోపేతం శర్కరా మధుసంయుతం**
**పంచామృత మిదం స్నానం గృహాణ కమలాలయే ॥**

పంచామృతస్నానం సమర్పయామి!!
కొత్తగా తేబడిన బంగారు లక్ష్మీకాసును
పంచామృతములతో కడగవలెను.
(పంచామృతం వేయవలెను)

**శ్లో॥ గంగాజలం మయానీతం మహాదేవ శిరఃస్థితం**

**శుద్ధోదక స్నానమిదం గృహాణ విధుసోదరీ॥**

శుద్ధోదక స్నానం సమర్పయామి!!

(నీళ్ళు పుష్పంతో చల్లవలెను)

**శ్లో॥ సురార్చితాంఘ్రియుగళే దుకూలవసనప్రియే**

**వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే॥**

వస్త్రయుగ్మం సమర్పయామి!!

(నూతనవస్త్రములు చూపించవలెను)

**శ్లో॥ కేయూర కంకణైర్దివ్యై హారనూపురమేఖలాం**

**విభూషణాన్య మాల్యాని గృహాణ ఋషిపూజితే॥**

బంగారు ఆభరణాని సమర్పయామి!!

(అభరణార్థం పుష్పము వేయవలెను)

**శ్లో॥ తప్తహేమకృతం సూత్రం ముక్తాదామ విభూషితం**

**ఉపవీతమిదం దేవీ గృహాణ త్వం శుభప్రదే॥**

ఉపవీతం సమర్పయామి!!

(ఉపవీతార్థం పుష్పము వేయవలెను)

**శ్లో॥ కర్పూరాగరు కస్తూరీ రోచనాదిభిరన్వితం**

**గంధందాస్యామ్యహం దేవీ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥**

గంధం సమర్పయామి!! (చందనం చల్లవలెను)

**శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దేవీ శాలీయాం తండులాన్ శుభాన్**

**హరిద్రా కుంకుమోపేతాన్ గృహ్యతా మబ్ధిపుత్రికే॥**

అక్షతాన్ సమర్పయామి॥ (పసుపు అక్షతలు వేయవలెను)

**శ్లో॥ మల్లికా జాజికుసుమై శ్చంపకైర్వకులైస్థథా**

**శతపత్రైశ్చకల్హారై పూజయామి హరిప్రియే ॥**

పుష్పై పూజయామి!! (పుష్పములు వేయవలెను)

## అథ అంగపూజా

| | |
|---|---|
| ఓం చంచలాయై నమః | పాదౌ పూజయామి!! |
| చపలాయై నమః | జానునీ పూజయామి!! |
| పీతాంబరధరాయై నమః | ఊరూం పూజయామి!! |
| కమలవాసిన్యై నమః | కటిం పూజయామి!! |
| పద్మాలయాయై నమః | నాభిం పూజయామి!! |
| మదనమాత్రే నమః | స్తనౌ పూజయామి!! |
| లలితాయై నమః | భుజాన్ పూజయామి!! |
| కంబుకంఠ్యైనమః | కంఠం పూజయామి!! |
| సుముఖాయై నమః | ముఖం పూజయాని!! |
| శ్రీయై నమః | ఓష్ఠౌ పూజయామి!! |
| సునాసికాయై నమః | నాసికాం పూజయామి!! |
| సునేత్రే నమః | నేత్రం పూజయామి !! |
| రమాయై నమః | కర్ణౌ పూజయామి!! |
| కమలాలయాయై నమః | శిరః పూజయామి!! |

శ్రీవరలక్ష్మీ దేవ్యైనమః సర్వాణ్యంగాణి పూజయామి॥

# శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళిః

(ప్రతి పేరుకు చివర 'నమః' చదువుకోవలెను)

(కుంకుమతో పూజించవలెను)

ఓం ప్రకృత్యై
ఓం వికృత్యై
ఓం విద్యాయై
ఓం సర్వభూతహిత ప్రదాయై
ఓం శ్రద్ధాయై
ఓం విభూత్యై
ఓం సురభ్యై
ఓం పరమాత్మికాయై
ఓం వాచే
ఓం పద్మాలయాయై
ఓం పద్మాయై
ఓం శుచయే
ఓం స్వాహాయై
ఓం స్వధాయై
ఓం సుధాయై
ఓం ధన్యాయై
ఓం హిరణ్మయ్యై
ఓం లక్ష్మ్యై
ఓం నిత్యపుష్టాయై
ఓం విభావర్యై
ఓం ఆదిత్యై
ఓం దిత్యై
ఓం దీప్తాయై
ఓం వసుధాయై
ఓం వసుధారిణ్యై
ఓం కమలాయై
ఓం కాంతాయై
ఓం కామాక్ష్యై
ఓం అక్రోధసంభవాయై
ఓం అనుగ్రహ ప్రదాయై
ఓం బుద్ధ్యై

ఓం అనఘాయై
ఓం హరివల్లభాయై
ఓం అశోకాయై
ఓం అమృతాయై
ఓం దీప్తాయై
ఓం లోకశోకవినాశిన్యై
ఓం ధర్మనిలయాయై
ఓం కరుణాయై
ఓం లోకమాత్రే
ఓం పద్మప్రియాయై
ఓం పద్మహస్తాయై
ఓం పద్మాక్ష్యై
ఓం పద్మసుందర్యై
ఓం పద్మోద్భవాయై
ఓం పద్మముఖ్యై
ఓం పద్మనాభప్రియాయై
ఓం రమాయై
ఓం పద్మమాలాధరాయై
ఓం దేవ్యై
ఓం పద్మిన్యై
ఓం పద్మగంధిన్యై
ఓం పుణ్యగంధాయై
ఓం సుప్రసన్నాయై
ఓం ప్రసాదాభిముఖ్యై
ఓం ప్రభాయై
ఓం చంద్రవదనాయై
ఓం చంద్రాయై
ఓం చంద్రసహోదర్యై
ఓం చతుర్భుజాయై
ఓం చంద్రరూపాయై
ఓం ఇందిరాయై
ఓం ఇందుశీతలాయై
ఓం ఆహ్లోదజనన్యై
ఓం పుష్ట్యై
ఓం శివాయై
ఓం శివకర్యై
ఓం సత్యై
ఓం విమలాయై
ఓం విశ్వజనన్యై
ఓం పుష్టయే

ఓం దారిద్ర్యనాశిన్యై
ఓం ప్రీతిపుష్కరిణ్యై
ఓం శాంతాయై
ఓం శుక్లమాల్యాంబరాయై
ఓం శ్రియై
ఓం భాస్కర్యై
ఓం బిల్వనిలయాయై
ఓం వరారోహాయై
ఓం యశస్విన్యై
ఓం వసుంధరాయై
ఓం ఉదారాంగాయై
ఓం హరిణ్యై
ఓం హేమమాలిన్యై
ఓం ధనధాన్యకర్యై
ఓం సిద్ధయే
ఓం స్త్రైణసౌమ్యాయై
ఓం శుభప్రదాయై
ఓం నృపవేశ్మగతా
ఓం నందాయై
ఓం వరలక్ష్మ్యై

ఓం వసుప్రదాయై
ఓం శుభాయై
ఓం హిరణ్యప్రాకారాయై
ఓం సముద్రతనయాయై
ఓం జయాయై
ఓం మంగళాదేవ్యై
ఓం విష్ణువక్షఃస్థలస్థితాయై
ఓం విష్ణుపత్న్యై
ఓం ప్రసన్నాక్ష్యై
ఓం నారాయణ
సమాశ్రితాయై
ఓం దారిద్ర్యధ్వంసిన్యై
ఓం దేవ్యై
ఓం సర్వోపద్రవవారిణ్యై
ఓం నవదుర్గాయై
ఓం మహాకాళ్యై
ఓం బ్రహ్మావిష్ణు
-శివాత్మికాయై
ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై
ఓం భువనేశ్వర్యై నమః

## శ్రీ వరలక్ష్మీ నమో నమః

**శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం**

**ధూపం దాస్యామితే దేవిశ్రీ వరలక్ష్మీ గృహాణతమ్**

శ్రీ వరలక్ష్మీ దేవతాయై ధూపమాఘ్రాపయామి ॥

**శ్లో॥ ఘృతవర్తి సమాయుక్తం మంధకార వినాశనం**

**దీపం దాస్యామి తేదేవి గృహాణ ముదితాభవ**

శ్రీవరలక్ష్మీ దేవతాయై దీపం సమర్పయామి

(ఆవునేతితో మూడు వత్తుల దీపమును వెలిగించి చూపవలెను)

## ॥తోరణగ్రంథి - పూజా

(పట్టు ప్రోగులను లేదా తొమ్మిది ముడులు కట్టిన దారమును కలశముపై ఉంచి క్రింది నామములతో పూజించవలెను.

| | |
|---|---|
| కమలాయై నమః | ప్రథమ గ్రంథిం పూజయామి |
| రమాయై నమః | ద్వితీయ గ్రంథిం పూజయామి |
| లోకమాత్రే నమః | తృతీయ గ్రంథిం పూజయామి |
| సర్వజనన్యై నమః | చతుర్థ గ్రంథిం పూజయామి |
| మహాలక్ష్మీ నమః | పంచమ గ్రంథిం పూజయామి |
| క్షీరాబ్ది తనయాయై నమః | షష్టమ గ్రంథిం పూజయామి |
| విరూపాక్షిణ్యై నమః | సప్తమ గ్రంథిం పూజయామి |
| చంద్ర సోదర్యై నమః | అష్టమ గ్రంథిం పూజయామి |
| హరివల్లభాయై నమః | నవమ గ్రంథిం పూజాయామి |

**తోరణ బంధన మంత్రం :**

**శ్లో॥ బధ్నామి దక్షిణేహస్తే నవ సూత్రం శుభప్రదం**

**పుత్రపౌత్రాభివృద్ధించ మమసౌఖ్యం దేహ్మే రమే ॥**

(ఈ మంత్రము చదువుచూ కుడిచేతికి తోరము కట్టుకొనవలెను)

**శ్లో॥ నైవేద్యం షడ్రసోపేతం దధిమధ్వాజ్య సంయుతం**

**నానాభక్ష్య ఫలోపేతం గృహాణ హరివల్లభే ॥**

**(వండిన బూరెలు, పులిహోర వివిధ మధుర**

పదార్థములు, పండ్లు నివేదన సమర్పించవలెను)

నైవేద్యానంతరం ఆచమనీయం సమర్పయామి

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నైవేద్య సమర్పయామి

**శ్లో॥ ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం**

**పానీయం గృహ్యతాం దేవీ శీతలం పుష్పనాసితం॥**

శ్రీ వరలక్ష్మీ దేవతాయై పానీయం సమర్పయామి

**శ్లో॥ పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం**

**కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్య తామ్॥**

శ్రీ వరలక్ష్మీ దేవతాయై తాంబూలం సమర్పయామి



# కథా ప్రారంభము

(కథ వినువారు చేతిలో అక్షతలు
ఉంచుకొని కథ వినవలెను / చదువవలెను)

సూత పౌరాణికుండు శౌనకుడు మొదలగు మహార్షులను జూచి యిట్లనియె – "మునివర్యులారా! స్త్రీలకు సర్వ సౌభాగ్యములు గలుగునట్టి యొక వ్రతమును పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పిరి. దానిని చెప్పెదవినుండు, కైలాస పర్వతమున వజ్ర వైడూర్యాది మణిగణ ఖచ్చితంబగు సింహాసనంబునందు పరమేశ్వరుడు కూర్చుండి యుండ పార్వతిదేవి పరమేశ్వరునకు నమస్కరించి దేవా! లోకమున స్త్రీలు యే వ్రతం బోనర్చిన సర్వ సౌభాగ్యంబులు, పుత్రపౌతాదులంగలిగి సుఖంబుగ నుందురో అట్టి వ్రతంబు ఆనతీయవలయు" ననెను.

అప్పుడా పరమేశ్వరుండిట్లనియె, 'ఓ మనోహరీ! స్త్రీలకు పుత్రపౌత్రాది సంపత్తులు గలుగుజేయు వరలక్ష్మి వ్రతంబను నొక వ్రతంబు గలదు. ఆ వ్రతంబును శ్రావణమాస శుక్లపక్ష పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారమునాడు చేయవలయునని చెప్పగా పార్వతీదేవి యిట్లనియె

ఓ లోకారాధ్యా! నీవానతిచ్చిన వరలక్ష్మీ వ్రతంబు ఎట్లు చేయవలయును? ఆ వ్రతంబునకు విధయేమి! ఏ దేవతను పూజింపవలయును? పూర్వం బెవ్వరిచే నీ వ్రతం బాచరించబడియె? దీని నెల్ల వివరింబుగా వివరింపవలయునని ప్రార్థించిన పరమేశ్వరుడు పార్వతీదేవిని గాంచి – ఓ కాత్యాయినీ! వరలక్ష్మీ వ్రతమును సవిస్తరముగ జెప్పెద వినుము.

మగధ దేశంబున కుండినంబను నొక పట్టణము గలదు. ఆ పట్టణము బంగారు ప్రాకారములతోడను, బంగారు గోడలుగల యిండ్లతోడను గూడియుండెను. అట్టిపట్టణము నందు "చారుమతి" యను నొక బ్రాహ్మణ స్త్రీ గలదు. ఆ వనితామణి భర్తను దేవునితో సమానముగా దలచి ప్రతిదినంబున నుదయంబున మేల్కొని స్నానంబుచేసి పుష్పంబులతో భర్తను పూజించి పిదప అత్తమామలకు అనేక విధములైన ఉపచారములు చేయుచు ఇంటి పనులను జేసికొని గయ్యాళి గాక మితముగాను ప్రియముగాను భాషించుచుండెను.

ఇట్లుండగా ఆ మహా పతివ్రత యందు వరలక్ష్మీ దేవికి అనుగ్రహము కలిగి యొకనాడు స్వప్నంబున

ప్రసన్నమై "ఓ చారుమతీ", నేను వరలక్ష్మీ దేవిని నీ యందు నాకు అనుగ్రహము కలిగి ప్రత్యక్షమైతిని. రాబోయే శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందుగా వచ్చెడు శుక్రవారమునాడు నన్ను పూజించిన నీవు కోరిన వరంబులు నిచ్చెదనని వచించిన చారుమతీదేవి స్వప్నములోనే వరలక్ష్మీ దేవికి నమస్కారములు చేసి

**"నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే**
**శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే"**

అని అనేక విధంబుల స్తోత్రము చేసి ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు గలిగెనేని జనులు ధన్యులగును, విద్వాంసులు గను సకల సంపన్నులుగను నయ్యెదరు, నేను నా జన్మాంతరంబున జేసిన పుణ్య విశేషమున మీ పాదదర్శనము నాకు కలిగెనని చెప్పిన వరలక్ష్మీ సంతోషంబు జెంది, చారుమతికి ననేక వరంబులిచ్చి యంతర్ధానంబు నొంద చారుమతి తక్షణంబున నిదుర మేల్కొని యింటికి నాలుగు ప్రక్కల జూచి వరలక్ష్మీ దేవిని గానక ఓహో! నేను కలగంటినని స్వప్నవృత్తాంతము భర్తకు, మామగారికి మరియు మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో జెప్పగా వారు

ఈ స్వప్నము మిగుల ఉత్తమ మయినదని శ్రావణ మాసంబు వచ్చిన తోడనే వరలక్ష్మీ వ్రతంబు అవశ్యంబుగ జేయ వలసిందని జెప్పిరి.

పిమ్మట చారుమతియును స్వప్నంబును విన్న స్త్రీలును శ్రావణమాసము యెప్పుడు వచ్చునాయని యెదురుచూచు చుండిరి. ఇట్లుండగా వీరి భాగ్యోదయంబు వలన శ్రావణమాస పూర్ణిమకు ముందుగవచ్చెడి శుక్రవారము వచ్చెను. అంత చారుమతియు మిత్రురాండ్రులందరును ఈ దినంబేగదా వరలక్ష్మీ దేవి చెప్పిన దినంబని ఉదయంబునే మేల్కొని స్నానాదులు జేసి చిత్ర వస్త్రంబులు కట్టుకొని నుదుటను బొట్టు పెట్టుకొని, చారుమతీ దేవి గృహంబున ఒక ప్రదేశమున అలికి, ముగ్గులు వేసి మండపం బేర్పరచి అందొక ఆసనంబువైచి దానిపై క్రొత్తబియ్యం బోసి మఱ్ఱి చిగుళ్ళు మొదలగు పంచపల్లవంబులచేత కలశం బేర్పరచి యందు వరలక్ష్మీ దేవిని అవాహనము చేసి చారుమతి మొదలగు స్త్రీలందరు మిగుల భక్తియుక్తులై సాయంకాలంబున

**"పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే**

**నారాయణ ప్రియే దేవి సుప్రీతా భవ సర్వదా"**

అను నీ శ్లోకముచే ధ్యానావాహానాది షోడశోపచార పూజలంజేసి తొమ్మిది సూత్రములు గల తోరణంబును దక్షిణ హస్తమునకు గట్టుకొని వరలక్ష్మీదేవికి నానావిధ భక్ష్యభోజ్యంబులును నివేదన జేసి ప్రదక్షిణము చేయగానే ఆ స్త్రీలందరికి కాళ్ళయందు ఘల్లు ఘల్లుమను నొక శబ్ధము కలిగెను. అంత కాళ్ళను జూచుకొనిన గజ్జెలు మొదలగు నాభరణములు గలిగియుండ చారుమతి మొదలగునా స్త్రీలందరును ఓహో! వరలక్ష్మీ కటాక్షం వలన గల్గినవని పరమానందంబు నొంది మరియొక్క ప్రదక్షిణంబు చేయుగా హస్తములందు ధఘదఘాయమానంబుగా మెరయుచుండ నవరత్న ఖచితంబులైన ఆభరణములుండుట గనిరి. ఇంక చెప్పనేల మూడవ ప్రదక్షిణంబు గావించినతోడనే ఆ స్త్రీలందరు సర్వ భూషణాలంకృతులైరి. చారుమతి మొదలగు స్త్రీ గృహంబులెల్ల స్వర్ణమయంబులై రథ, గజ, తురంగ వాహనములతో నిండియుండెను. అంత నా స్త్రీలను దోడ్కొని గృహంబులకు పోవుటకు వారి వారి యిండ్లనుండి గుఱ్ఱముల, ఏనుగుల,

రథములు వరలక్ష్మీ దేవిని పూజించు స్థలమునకు వచ్చి నిలచియుండెను.

చారుమతి మొదలగు స్త్రీలందరు తమకు కల్పోక్త ప్రకారముగా పూజ జేయించిన బ్రాహ్మణోత్తముని గంధ పుష్పాక్షతలచే పూజించి పండ్రెండు కుడుములు వాయన దానంబిచ్చి, దక్షిణ తాంబూలము లొసంగి నమస్కారము చేసి ఆ బ్రాహ్మణోత్తమునిచే నాశీర్వాదంబు నొంది వరలక్ష్మీ దేవికి నివేదన చేసిన భక్ష్యాదులను బంధువులతో నెల్లరను భుజించి తమ కొరకు వచ్చి కాచుకొని యుండిన వాహనములపై యిండ్లకు బోవుచు ఒకరితో నొకరు ఓహో! చారుమతీదేవి భాగ్యంబేమని చెప్పవచ్చు. వరలక్ష్మీదేవి తనంతట తాను స్వప్నములోకి వచ్చి ప్రత్యక్షం బాయెను. ఆచారుమతీదేవి వలన కదా మనకిట్టి మహా భాగ్య సంపత్తులు గలిగెనని చారుమతీ దేవిని మిక్కిలి పొగడుచు, తమ తమ యిండ్లకు బోయిరి. పిదప చారుమతి మొదలగు స్త్రీ లందరు ప్రతీ సంవత్సరంబును నీ వ్రతంబు చేయుచు పుత్రపౌత్రాభివృద్ధి గలిగి, ధన కనక వస్తు వాహనములతోడ గూడుకొని సుఖంబుగా నుండిరి.

కావున ఓ పార్వతీ! యీ ఉత్తమమైన వ్రతమును బ్రాహ్మణ్యాది నాలుగు జాతుల వారును చేయవచ్చును. అట్లొనర్చిన సర్వసౌభాగ్యంబులను గలిగి సుఖంబుగ నుందురు. ఈ కథను వినువారలకును, చదువు వారలకును వరలక్ష్మీ ప్రసాదము వలన సకల కార్యములు సిద్ధించును.

కథా అక్షతలను అమ్మవారి పైన కొద్దిగా వేసి మిగిలినవి తాము తలపై వేసుకొనవలెను.

**శ్లో॥ నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం**

**తుభ్యం దాస్యామితే దేవి గృహ్యతాం విష్ణువల్లభే ॥**

**శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః నీరాజనం సమర్పయామి.**

పుస్తకము చివర పేజీలో ఉన్న పాటను పాడుకోవలెను.

## మంత్రపుష్పం

పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి
విశ్వప్రియే విష్ణు మనోనుకూలే త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ
యా సా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ
గంభీరావర్తనాభి స్తనభరనమితా శుభ్రవస్త్రోత్తరీయా,
లక్ష్మీర్దివ్యై ర్గజేన్ద్రై ర్మణిగణ ఖచితైః స్నాపితా హేమకుంభైః
నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగళ్య యుక్తాం

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీమ్
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురామ్,
శ్రీమన్మందకటాక్షలబ్ధవిభవ బ్రహ్మేంద్రగంగాధరాం
త్వాం త్రైలోక్యకుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్
శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీ సరస్వతీ,
శ్రీర్లక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా భవ సర్వదా ॥
పరాంకుశౌ పాశ మభీతి ముద్రాం
కరై ర్వహన్తీం కమలాసనస్థామ్,
బాలార్కకోటి ప్రతిభాం త్రిణేత్రాం
భజే హ మంబాం జగదీశ్వరీం తామ్.
సర్వమంగళ మాంగళ్యే! శివే! సర్వార్థ సాధకే!,
శరణ్యే త్ర్యంబికే! దేవి! నారాయణి! నమోస్తుతే.
మహాదేవ్యైచ విద్మహే విష్ణు పత్న్యైచ ధీమహి
తన్నోలక్ష్మీ ప్రచోదయాత్!
పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవసర్వదా ॥
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః మంత్ర పుష్పం సమర్పయామి

**శ్లో॥ యాని కాని చ పాపాని జన్మాన్తర కృతాని చ**
**తాని తాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే పదే ॥**

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ప్రదక్షిణం సమర్పయామి.

**శ్లో॥ పాపోహం పాపకర్మాణాం పాపాత్మ పాప సంభవ**
**త్రాహిమామ్ కృపయా దేవీ శరణా గతవత్సలి**
అన్యధా శరం నాస్తి త్వమేవ శరణం మమ ॥

**శ్లో॥ నమస్తే లోకజననీ నమస్తే విష్ణువల్లభే**
**పాహిమాం భక్తవరదే వరలక్ష్మీ నమో నమః**

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అపరాధ నమస్కారాన్ సమర్పయామి.

**వాయన విధి :**

**శ్లో॥ ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తితః**
**దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హిద్విజాతయే॥**

(అమ్మవారికి నివేదన చేసిన బూరెలు 12 యధాశక్తి బ్రాహ్మణులకు దానమీయవలెను. ఆశీర్వచనం పొందవలెను).

**వాయనదాన మంత్రం :**

**శ్లో॥ ఇందిరా ప్రతిగృహ్ణంతు ఇందిరావై దదాతిచ**
**ఇందిరా తారకో బాభ్యా మిందిరాయై నమోనమః**

ఇతి పూజా విధానం సంపూర్ణం.

# కనకధారాస్తవము

స్త్రీలందరు నిత్యం సాయం సంధ్యా సమయములలో దీపారాధన చేసి ఈ స్తోత్రము పారాయణ చేయుట వలన శుభములు చేకూరును

వందే వందారు మందార మిందిరానందకందళం
అమందానంద సంధోహబంధురం సిందురాననమ్॥

1. అంగం హరేః పులక భూషణామాశ్రయంతీ।
భృంగాంగనేవ ముకులాభరణం తమాలం ।
అంగీకృతాఖిలవిభూతిరపాంగ లీలా।
**మాంగళ్యదాస్తు మమ మంగళదేవతాయాః ॥**

2. ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః॥
ప్రేమత్రపాప్రణిహితాని గతాగతాని ।
మాలా దృశోర్మధుకరీవ మహోత్పలే యా ।
**సామే శ్రియం దిశతు సాగరసంభవాయాః ॥**

3. విశ్వామరేంద్ర పదవిభ్రమదానదక్ష ।
ఆనందహేతురధికం మురవిద్విషో–పి
ఈషన్నిషీదతుమయి క్షణమీక్షణార్థం ।
**ఇందీవరోదర సహోదర మిందిరాయాః ॥**

4. ఆమీలితాక్షమధిగమ్య ముదా ముకుంద ।
ఆనందకంద మనిమేష మనంగతంత్రం
ఆకేకరస్థిత కనీనిక పద్మనేత్రం ।
**భూత్యై భవేన్మమ భుజంగశయాంగనాయాః ॥**

5. కాలాంబుదాళి లలితోరసి కైటభారేః ।
ధారాధరే స్ఫురతి యా తటిదంగనేన
మాతుస్సమస్త జగతాం మహానీయమూర్తిః
**భద్రాణి మే దిశతు భార్గవనందనాయాః ॥**

6. బాహ్యంతరే మురజితః శ్రితకౌస్తుభే యా।
హారావళీవ హరినీలమయీ విభాతి
కామప్రదా భగవతోఽపి కటాక్షమాలా
**కల్యాణమావహతు మే కమలాలయాయాః ॥**

7. ప్రాప్తంపదం ప్రథమతః ఖలు యత్ప్రభావాత్ ।
మాంగళ్యభాజి మధుమాథిని మన్మథేన।
మయ్యాపతేదిహ మంథరమీక్షణార్థం ।
**మందాలసం చ మకరాలయ కన్యకాయాః ॥**

8. దద్యాద్దయానుపవనో ద్రవిణాంబుధారా ।
అస్మిన్న కించన విహంగశిశౌ విషణ్ణే
దుష్కర్మఘర్మ మపనీయ చిరాయ దూరం
**నారాయణ ప్రణయినీ నయనాంబువాహః ॥**

9. ఇష్టా విశిష్టమతయోఽపి యయా దయార్ద్ర
దృష్ట్యా త్రివిష్టపపదం సులభం లభంతే
దృష్టిః ప్రహృష్ట కమలోదర దీప్తి రిష్టాం
**పుష్టిం కృషీష్ట మమ పుష్కర విష్టరాయాః ॥**

10. గీర్దేవతేతి గరుడధ్వజ సుందరీతి ।
శాకంభరీతి శశిశేఖరవల్లభేతి
సృష్టిస్థితిప్రలయ కేళిషు సంస్థితాయై
**తస్యై నమస్త్రిభువనైక గురోస్తరుణ్యై ॥**

11. శ్రుత్యై నమోఽస్తు శుభకర్మ ఫలప్రసూత్యై
రత్యై నమోఽస్తు రమణీయ గుణార్ణవాయై
శక్త్యై నమోఽస్తు శతపత్రనికేతనాయై
**పుష్ట్యై నమోఽస్తు పురుషోత్తమ వల్లభాయై ॥**

12. నమో౽స్తు నాళీక నిభాననాయై
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై
నమో౽స్తు సోమామృత సోదరాయై
**నమో౽స్తు నారాయణ వల్లభాయై ॥**

13. నమో౽స్తు హేమాంబుజపీఠికాయై ।
నమో౽స్తు భూమండలనాయికాయై
నమో౽స్తు దేవాది దయాపరాయై ।
**నమో౽స్తు శార్జ్గాయుధ వల్లభాయై ॥**

14. నమో౽స్తు దేవ్యై భృగునందనాయై,
నమో౽స్తు విష్ణోరురసి స్థితాయై
నమో౽స్తు లక్ష్మ్యైకమలాలయాయై
**నమో౽స్తు దామోదర వల్లభాయై ॥**

15. నమో౽స్తు కాంత్యై కమలేక్షణాయై,
నమో౽స్తు భూత్యై భువన ప్రసూత్యై
నమోస్తు దేవాదిభిరర్చితాయై,
**నమో౽స్తు నందాత్మజ వల్లభాయై ॥**

16. సంపత్కరాణి సకలేంద్రియనందనాని
సామ్రాజ్యదాన విభవాని సరోరుహాక్షి

త్వద్వందనాని దురితా హరణోద్యతాని,
**మామేవ మాతరనిశం కలయంతు మాన్యే ॥**

17. యత్కటాక్షసముపాసనావిధిః,
సేవకస్య సకలార్థసంపదః
సంతనోతి వచనాంగమానసైః
**త్వాం మురారి హృదయేశ్వరీం భజే ॥**

18. సరసిజనిలయే । సరోజహస్తే
ధవళతమాంశుక గంధమాల్య శోభే
భగవతి। హరివల్లభే। మనోజ్ఞే
**త్రిభువనభూతికరి ప్రసీదమహ్యామ్ ॥**

19. దిగ్హస్తిభిః కనకకుంభ ముఖావసృష్ట
స్వర్వాహినీ విమలచారుజలప్లుతాంగీం
ప్రాతర్నమామి జగతాం జననీమశేష ।
**లోకాధినాథ గృహిణీమమృతాబ్ధిపుత్రీమ్ ॥**

20. కమలే! కమలాక్షవల్లభే! త్వం;
కరుణాపూర తరంగితైరపాంగైః
అవలోకాయ మామకించనానాం
**ప్రథమం పాత్రమకృత్రిమం దయాయాః ॥**

21. బిల్వాటవీ మధ్యలసత్సరోజే ।
సహస్రపత్రే సుఖసన్నివిష్టాం
అష్టాపదామ్భోరుహ పాణిపద్మాం ।
**సువర్ణ వర్ణాం ప్రణమామి లక్ష్మీమ్ ॥**

22. కమలాసన పాణినా లలాటే
లిఖితామక్షర పంక్తిమస్యజంతోః
పరిమార్జయ మాతరంఘ్రిణాతే
**ధనికద్వార నివాస దుఃఖదోగ్ధ్రీమ్ ॥**

23. అమ్భోరుహం జన్మగృహం భవత్యాః।
వక్షస్థలం భర్తృగృహం మురారేః
కారుణ్యతః కల్పయ పద్మవాసే
**లీలాగృహంమే హృదయారవిందమ్ ॥**

24. స్తువంతి యే స్తుతిభిరమీభిరన్వహం
త్రయీమయీం త్రిభువనమాతరం రమాం
గుణాధికా గురుతర భాగ్య భాజినో
**భవంతి తే భువి బుధ భావితాశయాః ॥**

25. సువర్ణధారా స్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మతం
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సకుబేర సమోభవేత్॥

**ఇతి సంపూర్ణమ్.**

# శ్రీ తులసీ స్తోత్రం

శ్లో॥ జగద్ధాత్రి నమస్తుభ్యం విష్ణోశ్చ ప్రియవల్లభే ।
యతో బ్రహ్మాదయో దేవా సృష్టిస్థిత్యంతకారిణీః॥

నమస్తులసి కళ్యాణి నమో విష్ణుప్రియే శుభే ।
నమో మోక్షప్రదేదేవి నమస్సంపత్ప్రదాయికే ॥

తులసీ పాతు మాం నిత్యం సర్వాపద్భ్యోపి సర్వదా ।
కీర్తితాపి స్మృతా వాపి పవిత్రయతి మానవమ్ ॥

నమామి శిరసా దేవీం తులసీం విలసత్తమాం ।
యాంధృష్ట్వా పాపినో మర్త్యా ముచ్యంతే సర్వకిల్బిషాత్॥

తులస్యా రక్షితం సర్వం జగదేతశ్చరాచరమ్ ।
యా వినిర్హంతి పాపాని దృష్టా వా పాపిభిర్నరైః ॥

నమస్తులస్యతితరాం యస్యై బద్ధ్వాంజలిం కలౌ ।
కలయంతి సుఖం సర్వం స్త్రీ యోవైశ్యస్తథాపరే ॥

తులస్యా నాపరం కించి ద్దైవతం జగతీతలే ।
త్వయా పవిత్రతో లోకో విష్ణుసంగేన వైష్ణవః ॥

తులస్యః పల్లవం విష్ణోశ్శిరస్యా రోపితం కలౌ।
ఆరోపయతి సర్వాణి శ్రేయాంసి వరమస్తకే ॥

తులస్యాం సకలా దేవా వసంతి సతతం యతః ।
అతస్తామర్చయేల్లోకే సర్వాన్దేవా స్సమర్చయన్ ॥

సమస్తులసి సర్వజ్ఞే పురుషోత్తమవల్లభే ।
పాహిమాం సర్వ పాపేభ్యో స్సర్వసంపత్ప్రదాయికే ॥

ఇతి స్తోత్రం పురా గీతం పుండరీకేణ ధీమతా ।
విష్ణుమర్చయతాం నిత్యం శోభనైస్తులసీదళైః ॥
తులసీ శ్రీ మహాలక్ష్మీ విద్యా విద్యా యశస్వినీ ।
ధర్మా ధర్మాననా దేవి దేవదేవమనః ప్రియమ్ ॥

లక్ష్మీ ప్రయసఖీ దేవీ ద్యౌర్భూమి రచలాచలా ।
షోడశైతాని నామాని తులస్యాః కీర్తయేన్నరః ॥

లభతే సుతరాం భక్తి మంతే విష్ణుపదం భవేత్ ।
తులసీ భూర్మహాలక్ష్మీః పద్మినీ శ్రీర్హ రిప్రియా॥

తులసి శ్రీ సఖే శుభేపాపహారిణి పుణ్యదే ।
నమస్తే నారదమతే నారాయణమనః ప్రియే ॥

ఇతి భక్త పుండరీక కృతమ్

**పై స్తోత్రం చదువుచూ తులసి చెట్టుకు నీళ్ళు పోసిన శుభములు పొందెదరు.**

# శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రము

**దేవ్యువాచ :**

దేవ దేవ! మహాదేవ! త్రికాలజ్ఞ! మహేశ్వర!!
కరుణాకర! దేవేశ! భక్తానుగ్రహకారక! ॥
అష్టోత్తరశతం లక్ష్మ్యాః శ్రోతుమిచ్ఛామి తత్త్వతః

**ఈశ్వర ఉవాచ : –**

దేవీ! సాధు! మహాభాగే మహాభాగ్య ప్రదాయకం ।
సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాప ప్రణాశనమ్ ॥

సర్వదారిద్ర్య శమనం శ్రవణాద్భుక్తి ముక్తిదం ।
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్గుహ్యతరం పరం ॥

దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టి కళాస్పదమ్ ।
పద్మాదీనాం వరాంతానాంనిధీనాం నిత్యదాయకమ్ ।

సమస్తదేవ సంసేవ్యం అణిమాద్యష్ట సద్ధిదం ।
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకం ॥

తవ ప్రీత్యాద్యవక్ష్యామి సమాహితమానా శృణు।
అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా ॥

క్లీం బీజ పద మిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ !
అంగన్యాసః కరన్యాసః స ఇత్యాది ప్రకీర్తిత ః ॥

## ధ్యానమ్ :

వందే పద్మకరాం ప్రసన్నవదనాం సౌభాగ్యదాం భాగ్యదాం ।
హస్తాభ్యాం అభయప్రదాం మణిగణైః నానావిధైఃభూషితామ్ ॥
భక్తాభీష్ట ఫలప్రదాం హరిహర బ్రహ్మాదిభి స్సేవితామ్ ।
పార్శ్వే పంకజ శంఖపద్మనిధిభిః యుక్తాం సదా శక్తిభిః ॥
సరసి జననయనే! సరోజహస్తే! ధవళతారాంశుక
గంధమాల్యశోభే! భగవతి! హరివల్లభే! మనోజ్ఞే!
త్రిభువనభూతికరి! ప్రసీద మహ్యామ్ ॥

**ప్రకృతిం వికృతిం విద్యాంసర్వభూత హిత ప్రదామ్ ।**
శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికామ్॥ 1

వాచం పద్మాలయాం పద్మాం శుచిం స్వాహాం స్వధాం సుధాం।
ధన్యాం హిరణ్యయీం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీమ్ ॥ 2

అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీమ్ ।
నమామి కమలాం కాంతాం క్షమాం క్షీరోదసంభవామ్॥ 3

అనుగ్రహపరాం బుద్ధిం అనఘాం హరివల్లభామ్ ।
అశోకా మమృతాం దిప్తాం లోకశోక వినాశినీమ్ ॥ 4

నమామి ధర్మనిలయాం కరుణాం లోకమాతరమ్।
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసుందరీమ్ 5

పద్మోద్భవాం పద్మముఖీం పద్మనాభప్రియాం రమామ్ ।
పద్మమాలాధరం దేవీం పద్మినీం పద్మగంధినీమ్ ॥ 6

పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభామ్ ।
నమామి చంద్రవదనాం చంద్రాం చంద్రసహోదరీమ్ ॥7

చతుర్భుజాం చంద్రరూపాం ఇందిరాం ఇందుశీతలామ్ ।
ఆహ్లాద జననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్ ॥ 8

విమలాం విస్వజననీం తుష్టిం దారిద్ర్యనాశినీమ్।
ప్రీతి పుష్కరిణీం శాంతాం శుక్లమల్యాంబరాం శ్రియమ్॥ 9

భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీమ్ ।
వసుంధరాం ఉదారాంగాం హరిణీం హేమమాలినీమ్॥ 10

ధన ధ్యాన కరీం సిద్ధిం స్త్రైణసౌమ్యాం శుభప్రదామ్ ।
నృపవేశ్మ గతనందాం వరలక్ష్మీం వసుప్రదామ్ ॥ 11

శుభాం హిరణ్య ప్రాకారం సముద్ర తనయాం జయాం ।
నమామి మంగళాం దేవీం విష్ణవక్షః స్థల స్థితామ్ ॥ 12

విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణ సమాశ్రితామ్
దారిద్ర్య ధ్వంసినీం దేవీం సర్వోపద్రవ వారిణీమ్॥ 13

నవదుర్గాం మహాకాళీం బ్రహ్మవిష్ణు శివాత్మికామ్ !
త్రికాలజ్ఞాన సంపన్నాం నమామి భువనేశ్వరిమ్ ॥ 14

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం ।
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురామ్॥15

శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం
త్రైలోక్య కుటుంబినీం సరసిజాంవందే ముకుందప్రియామ్ 16

**మాతర్నమామి! కమలే! కమలాయతాక్షి!**

**శ్రీవిష్ణుహృత్ కమలవాసిని! విశ్వమాతః॥**

**క్షీరోదజే! కమల కోమల గర్భగౌరి ! లక్ష్మీ !**

**ప్రసీద సతతం నమతాం శరణ్యే ॥**

## ఫలశ్రుతిః -

త్రికాలం యోజపేత్ విద్వాన్ షణ్మాసం విజితేంద్రియః ।
దారిద్ర్య ధ్వంసనం కృత్వా సర్వమాప్నోతి యత్నతః ॥ 17
దేవీనామ సహస్రేషు పుణ్యమష్టోత్తరం శతమ్ ।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః ॥ 18
భృగువారే శతం ధీమాన్ పఠేత్ వత్సరమాత్రకమ్ ।
అష్టైశ్వర్య మావాప్నోతి కుబేర ఇవ భూతలే ॥ 19
దారిద్ర్య మోచనం నామ స్తోత్ర మంబాపరం శతమ్ ।
యేన శ్రియ మవాప్నోతి కోటి జన్మ దరిద్రతః ॥ 20
భుక్త్వాతు విపులాన్ బోగాన్ అంతే సాయుజ్య మాప్నుయాత్।
ప్రాతఃకాలే పఠేనిత్యం సర్వ దుఃఖోపశాంతయే ॥ 21
పఠంస్తు చింతయేత్ దేవీం సర్వాభరణ భూషితామ్

**ఇతి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం**

# అష్టలక్ష్మీ స్తుతి

**ఆదిలక్ష్మీ :**

సుమనస వందిత, సుందరి, మాధవి చంద్రసహోదరి, హేమమయే
మునిగణ వందిత, మోక్ష ప్రదాయిని మంజుల భాషిణి, వేదనుతే,
పంకజవాసిని, దేవసుపూజిత సద్గుణ వర్షిణి, శాంతియుతే
జయ జయహే మధుసూదన కామిని, ఆదిలక్ష్మీ సదా పాలయమామ్

**ధాన్యలక్ష్మీ :**

అయికలి కల్మషనాశినికామిని వైదిక రూపిణి, వేదమయే
క్షీర సముద్భవ మంగళ రూపిణి, మంత్రనివాసిని, మంత్రనుతే,
మంగళదాయిని అంబుజవాసిని, దేవగణాశ్రిత పాదయుతే
జయ జయహే మధుసూదన కామిని, ధాన్యలక్ష్మీ సదాపాలయమామ్

**ధైర్యలక్ష్మీ :**

జయవరవర్షిణీ, వైష్ణవి, భార్గవి, మంత్రస్వరూపిణి, మంత్రమయే,
సురగణపూజిత, శ్రీఘ్రఫలప్రద, జ్ఞానవికాసిని, శాస్త్రనుతే,
భవభయహారిణి, పాపవిమోచని, సాధుజనాశ్రిత పాదయుతే
జయజయహే మధుసూదనకామిని, ధైర్యలక్ష్మీ సదా పాలయమామ్

**గజలక్ష్మీ :**

జయ, జయ, దుర్గతి నాశిని, కామిని, సర్వ ఫలప్రద, శాస్త్రమయే
రథగజతురగ పదాతి సమావృత పరిజనమండిత లోకనుతే,
హరిహర బ్రహ్మ సుపూజిత సేవిత, తాపనివారిణి, పాదయుతే,
జయ జయహే మధుసూదన కామిని, గజలక్ష్మీ సదా పాలయమామ్

**సంతాన లక్ష్మీ :**

అయి, ఖగవాహిని, మోహిని, చక్రిణి, రాగవివర్ధిని, జ్ఞానమయే,
గుణగణవారధి, లోకహితైషిణి, సప్తస్వర మయ గాననుతే,
సకల సురాసుర దేవ మునీశ్వర, మానవ వందిత పాదయుతే
జయజయహే మధుసూదన కామిని, సంతానలక్ష్మీ సదా పాలయమామ్

**విజయలక్ష్మీ :**

జయ, కమలాసని, సద్గతిదాయిని, జ్ఞానవికాసిని, గానమయే,
అనుదిన మర్చిత కుంకుమ ధూసర, భూషిత వాసిత, వాద్యనుతే
కనకధారాస్తుతివైభవ వందిత, శంకర దేశిక మాన్యపదే
జయ జయహే మధుసూదన కామిని, విజయలక్ష్మీ సదా పాలయమామ్

**విద్యాలక్ష్మీ :**

ప్రణత సురేశ్వరి, భారతి, భార్గవి, శోకవినాశిని, రత్నమయే
మణిమయ భూషిత కర్ణవిభూషణ, శాంతిసమావృత హాసముఖే
నవనిధి దాయిని, కలిమల హారిణి, కామ్యఫలప్రద, హస్తయుతే
జయ జయహే మధుసూదన కామిని, విద్యాలక్ష్మీ సదా పాలయమామ్

**ధనలక్ష్మీ :**

ధిమిధిమి ధింధిమి ధింధిమి, ధింధిమి
దుందుభినాద సుపూర్ణమయే,
ఘుమఘుమ ఘుంఘుమ,ఘుంఘుమ,
ఘుంఘుమ శంఖనినాద సువాద్యనుతే
వేద పురాణేతిహాస సుపూజిత, వైదిక మార్గ ప్రదర్శయుతే,
జయ జయహే మధుసూదన కామిని, ధనలక్ష్మీ సదా పాలయమామ్.

# శ్రీ మహాలక్ష్మ్యష్టకమ్

శ్లో॥ నమస్తేஉస్తు మహామాయే ! శ్రీపీఠే! సురపూజితే ।
శంఖచక్రగదాహస్తే ! మహాలక్ష్మీ ! నమోஉస్తుతే 1
నమస్తే గరుడారూఢే! డోలాసుర భయంకరి ।
సర్వపాపహరే దేవి మహాలక్ష్మీ! నమోஉస్తుతే 2
సర్వజ్ఞే! సర్వవరదే! సర్వ దుష్ట భయంకరి ॥
సర్వదుఃఖ హరే! దేవి! మహాలక్ష్మీ! నమోஉస్తుతే 3
సిద్ధిబుద్ధిప్రదే! దేవి! భుక్తిముక్తి ప్రదాయిని ।
మన్త్ర మూర్తే! సదాదేవి! మహాలక్ష్మీ! నమోஉస్తుతే 4
అధ్యన్తరహితే! దేవి! ఆదిశక్తి! మహేశ్వరి
యోగజ్ఞే! యోగ సమ్భూతే! మహాలక్ష్మీ! నమోஉస్తుతే 5
స్థూల సూక్ష్మమహారౌద్రే! మహాశక్తీ! మహోదరే ।
మహాపాపహరే! దేవి! మహాలక్ష్మీ! నమోஉస్తుతే 6
పద్మాసన స్థితే! దేవి! పరబ్రహ్మస్వరూపిణి ।
పరమేశి! జగన్మాతర్మహాలక్ష్మీ ! నమోஉస్తుతే 7
శ్వేతామ్బరధరే దేవి! నానాలంకార భూషితే ।
జగత్థితే! జగన్మాతర్మహాలక్ష్మీ! నమోஉస్తుతే 8

**ఫలశ్రుతి :**

మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠేత్ భక్తిమాన్నరః
సర్వసిద్ధి మవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా ॥
ఏకకాలే పఠేన్నిత్యం మహాపాప వినాశనం
ద్వికాలే పఠేన్నిత్యం ధనధాన్య సమృద్ధిదం
త్రికాలే యః పఠేన్నిత్యం మహాశత్రు వినాశనం ॥
మహాలక్ష్మీర్భవేన్నిత్యం ప్రసన్నా వరదా శుభా।
**ఇతి ఇన్ద్ర కృతం శ్రీమహాలక్ష్మ్యష్టకమ్ సమాప్తమ్ ॥**



# గంగా స్తోత్రము

దేవి సురేశ్వరి భగవతి గంగే త్రిభువనతారిణి తరళతరంగే |
శంకరమౌళివిహారిణి విమలే మమ మతిరాస్తాం తవ పదకమలే || ౧ ||

భాగీరథిసుఖదాయిని మాతస్తవ జలమహిమా నిగమే ఖ్యాతః |
నాహం జానే తవ మహిమానం పాహి కృపామయి మామజ్ఞానమ్ || ౨ ||

హరిపదపాద్యతరంగిణి గంగే హిమవిధుముక్తాధవళతరంగే |
దూరీకురు మమ దుష్కృతిభారం కురు కృపయా భవసాగరపారమ్ || ౩ ||

తవ జలమమలం యేన నిపీతం పరమపదం ఖలు తేన గృహీతమ్ |
మాతర్గంగే త్వయి యో భక్తః కిల తం ద్రష్టుం న యమః శక్తః || ౪ ||

పతితోద్ధారిణి జాహ్నవి గంగే ఖండిత గిరివరమండిత భంగే |
భీష్మజనని హే మునివరకన్యే పతితనివారిణి త్రిభువన ధన్యే || ౫ ||

కల్పలతామివ ఫలదాం లోకే ప్రణమతి యస్త్వాం న పతతి శోకే |
పారావారవిహారిణి గంగే విముఖయువతి కృతతరలాపాంగే || ౬ ||

తవ చేన్మాతః స్రోతః స్నాతః పునరపి జఠరే సోపి న జాతః |
నరకనివారిణి జాహ్నవి గంగే కలుషవినాశిని మహిమోత్తుంగే || ౭ ||

పునరసదంగే పుణ్యతరంగే జయ జయ జాహ్నవి కరుణాపాంగే |
ఇంద్రముకుటమణిరాజితచరణే సుఖదే శుభదే భృత్యశరణ్యే || ౮ ||

రోగం శోకం తాపం పాపం హర మే భగవతి కుమతికలాపమ్ |
త్రిభువనసారే వసుధాహారే త్వమసి గతిర్మమ ఖలు సంసారే || ౯ ||

అలకానందే పరమానందే కురు కరుణామయి కాతరవంద్యే |
తవ తటనికటే యస్య నివాసః ఖలు వైకుంఠే తస్య నివాసః || ౧౦ ||

వరమిహ నీరే కమఠో మీనః కిం వా తీరే శరటః క్షీణః |
అథవాశ్వపచో మలినో దీనస్తవ న హి దూరే నృపతికులీనః || ౧౧ ||

భో భువనేశ్వరి పుణ్యే ధన్యే దేవి ద్రవమయి మునివరకన్యే |
గంగాస్తవమిమమమలం నిత్యం పఠతి నరో యః స జయతి సత్యమ్ || ౧౨ ||

యేషాం హృదయే గంగా భక్తి స్తేషాం భవతి సదా సుఖముక్తిః |
మధురాకంతా పంఝటికాభిః పరమానందకలితలలితాభిః || ౧౩ ||

గంగాస్తోత్రమిదం భవసారం వాంఛితఫలదం విమలం సారమ్ |
శంకరసేవక శంకర రచితం పఠతి సుఖీః తవ ఇతి చ సమాప్తః || ౧౪ ||

ఇతి సంపూర్ణమ్

ఓం శాంతి శాంతి శాంతిః

# శ్రావణమాసపు పాట

లక్ష్మీ రావే మా ఇంటికి
వరలక్ష్మి రావే మా ఇంటికి
క్షీరాబ్ధి పుత్రి వరలక్ష్మి రావే మా ఇంటికి
లక్ష్మీ రావే మా ఇంటికి
రాజితముగా నెలకొన్న
సూక్ష్మముగా మోక్షమిచ్చు
సుందరి బృందావన ధారి ।లక్ష్మి।

కుంకుమపచ్చ కస్తూరి
కోరికతోను గోరోజనము
జాజిపూవు జలజ లోచిని
ముదముతోన అర్పింతుము
చల్లనిగంధము చందనముతో
సాంబ్రాణి ధూపము
మాతా నీకు ప్రీతిగ
ప్రఖ్యాతిగా సమర్పింతునమ్మా ।లక్ష్మీ।

పసుపు అక్షతలు పరిమళ ద్రవ్యం
పచ్చ బిల్వమును పూల కలశము
మాతా నీకు ప్రీతిగ
ప్రఖ్యాతిగా సమర్పింతునమ్మా ।లక్ష్మీ।

గుండుమల్లె మొగలిపూలు
దండిగా చామంతి పూలు
మేలైనా పారిజాతము
మాతా నీకు ప్రీతిగ
ప్రఖ్యాతిగా సమర్పింతునమ్మా ।లక్ష్మీ।

అందముగా జరీ అంచుచీర
కుందనము పచ్చని రవిక
మొగలి పూవుల జడనే అల్లి
జడకుచ్చులను కట్టెదమ్మ
మాతా నీకు ముదముగా
మేము చేతుమమ్మ చక్కని పూజ ।లక్ష్మీ।

అందముగా అడవి పళ్ళు
కదళీ పళ్ళు రేగు పళ్ళు
మేలైన దానిమ్మ పళ్ళు
ఘనాముగా కర్బూర పళ్ళు
పండువెన్నెలతో నీకు
పద్మాసిని నే పూజింప ।లక్ష్మీ।

సేకరణ : జ్యోతి